సెప్టెంబర్ 12, 2002

భారతీయ రిజర్వు బ్యాంకు

విదేశీ మారక నియంత్రణ విభాగం

కేంద్ర కార్యాలయం

ముంబాయి - 400 001

ఎ.పి. (డిఐఆర్ సీరీస్) సర్క్యులర్ నం. 17

విదేశీ మారక ద్రవ్యంలో అధీకృత డీలర్ లందరికీ

మహాశయా,

విదేశంలో వైద్య చికిత్స నిమిత్తం

విదేశీ మారకం విడుదలలో సరళీకరణ

భారతదేశంలో వైద్యుల నుంచి లేదా విదేశంలో ఆసుపత్రి వైద్యుల నుంచి అంచనా సమర్పించిన మీదట, విదేశంలో వైద్య చికిత్స నిమిత్తం అయ్యే ఖర్చులను భరించడానికి నివాసులకు విదేశీ మారకం విడుదల చేయడానికి అధీకృత డీలర్‌లకు అధికారం ఇచ్చిన మే 03, 2000వ తేదీనాటి జి.ఎస్ఆర్. 381 (ఇ) , షెడ్యూల్ III లోని 9వ అంశాన్ని గమనించాలని అధీకృత డీలర్‌లను కోరడమైంది.

2. ఏవిధమైన ఇబ్బందులు లేకుండా కాలం వృధా కాకుండా వైద్య చికిత్స నిమిత్తం విదేశీమారకాన్ని నివాసులకు అందుబాటులో ఉంచాలనే దృష్టితో ఆసుప్రతి/వైద్యుడి నుంచి ఏవిధమైన అంచనా కోసం పట్టుబట్టకుండా విదేశంలో వైద్యచికిత్స నిమిత్తం 50000 యుఎస్ డాలర్లు లేదా తత్సమానమైన మొత్తం వరకు అధీకృత డీలర్‌లు విదేశీమారకాన్ని విడుదల చేయవచ్చునని నిర్ణయించడమైంది.

3. తదనుగుణంగా, భారతదేశం వెలుపల వైద్య చికిత్స నిమిత్తం తాను విదేశీ మారకాన్ని కొనుగోలు చేస్తున్నట్లు దరఖాస్తు దారు నుంచి తీసుకొన్న ప్రకటన ప్రాతిపదిక మీద, భారతదేశం వెలుపల వైద్య చికిత్స నిమిత్తం 50000 యుఎస్ డాలర్లు లేదా తత్సమానమైన మొత్తం వరకు అధీకృత డీలర్‌లు విదేశీ మారకాన్ని విడుదల చేయవచ్చు. అయితే, విదేశీమారకం కొనుగోలుచేసే చెల్లింపులను చెక్కు ద్వారా గానీ దరఖాస్తుదారు ఖాతాకు డెబిట్ చేయడం ద్వారా గానీ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారాగానీ చేయవలసి ఉంటుంది.

4. అధీకృత డీలర్‌లు, సర్క్యులర్‌లోని అంశాలను తమకు సంబంధించిన వినియోగదారుల దృష్టికి తీసుకు వెళ్ళాలి.

5. ఈ సర్క్యులర్‌లోని నిర్దేశాలను విదేశీ మారక నిర్వహణ చట్టం, 1999 (42 ఆఫ్ 1999), సెక్షన్ 10 (4), సెక్షన్ 11(1) పరిధిలో జారీ చేయడమైంది.

మీ విధేయులు

(గ్రేషీ కోషీ

చీఫ్ జనరల్ మేనేజర్